క్లుప్తంగా

సీజనల్ వ్యాధుల నుంచి కాపాడుకోవాలి



మాట్లాడుతున్న డాక్టర్ ద్వారం ప్రభాకర్‌రెడ్డి

కర్నూలు(హాస్పిటల్): సీజనల్ వ్యాధుల నుంచి పిల్లలను కాపాడుకోవాలని ప్రభుత్వ ఆయుర్వేద వైద్యాధికారి, ఆరోగ్యభారతి కర్నూలు జిల్లా అధ్యక్షులు డాక్టర్ ద్వారం ప్రభాకరరెడ్డి సూచించారు. కర్నూలులోని పోర్టు ఏరియాలో ఉన్న వివేకానంద బాల విద్యామందిర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్, ఎస్‌వీఎస్ ప్రైమరీ స్కూల్‌లో శనివారం ఆరోగ్య అవగాహన కార్యక్రమం నిర్వహించారు. 48 మందిని పరీక్షించి కేంద్ర ప్రభుత్వ సంస్థ ఆయుష్ శాఖ పరిధిలోని ఆలిండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేద న్యూ ఢిల్లీ వారు ఆరోగ్య భారతి కర్నూలు శాఖకు అందజేసిన ఇమ్యూనో బూస్టర్స్ బాలరక్ష ఔషధాల కిట్స్‌ను అందజేశారు. జిల్లాలో తొలి విడతగా 15 పాఠశాలల్లో వీటిని అందజేస్తామని డాక్టర్ ప్రభాకరరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు టి.కళ్యాణ్‌కుమార్, ఎస్‌ఎస్‌వీ ప్రకాష్, ఆరోగ్యభారతి నగర కార్యదర్శి కుంపటి కృష్ణయ్య పాల్గొన్నారు.

హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు సిబ్బంది రక్తదానం



రక్తదానం చేస్తున్న బ్యాంకు సిబ్బంది

కర్నూలు(హాస్పిటల్): తలసీమియాతో బాధపడుతున్న చిన్నారుల కోసం కర్నూలులోని హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు సిబ్బంది శనివారం రక్తదానం చేశారు. ఈ సందర్భంగా బ్యాంకు రిలేషన్‌షిప్ మేనేజర్ వెంకటరెడ్డి మాట్లాడుతూ బ్యాంకు సిబ్బందితో పాటు మరికొంత మంది రక్తదానం చేశారన్నారు. కార్యక్రమంలో కర్నూలు తలసీమియా పీపుల్ వెల్ఫేర్ సొసైటీ ప్రెసిడెంట్ వడ్డే రమేష్, జనరల్ సెక్రటరి జి.సురేష్‌బాబు పాల్గొన్నారు.

రేపు 'శర్మగారి సాహిత్య వ్యాసావళి' పుస్తకావిష్కరణ

కర్నూలుకల్చరల్:తెలుగు భాషా వికాస ఉద్యమం ఆధ్వర్యంలో మే 1న సీక్యాంప్‌లోని టీజీవీ కళాక్షేత్రంలో తెలుగు భాషా వికాస ఉద్యమం కార్యదర్శి జేఎస్‌ఆర్కే శర్మ రచించిన 'శర్మగారి సాహిత్య వ్యాసావళి' పుస్తకాన్ని ఆవిష్కరించనున్నట్లు నవ్యాంధ్ర రచయిత్రుల సంఘం కార్యదర్శి దండెబోయిన పార్వతీదేవి శనివారం తెలిపారు. ఉదయం 10 గంటలకు తిరుపతికి చెందిన ఉప్పలదడియం భరత్ శర్మ అవధానం, చెన్నైకి చెందిన ప్రసిద్ధ పండితులు, భాషోద్యమకారులు తూమాటి సంజీవరావుకు జగర్ల పూడి పుల్లయ్య, రాజ్యలక్ష్మి సాహిత్య పురస్కారం ప్రదానం, 116 మంది సాహితీవేత్తలు, కళాకారులు, భాషా ప్రియులకు సన్మానం, సాయంత్రం 7 గంటలకు శతావధాని గండ్లూరి దత్తాత్రేయ శర్మ బృందంచే 'భువన విజయం' రూపకం ప్రదర్శన ఉంటాయన్నారు.

అర్బన్‌హెల్త్ సెంటర్ల తనిఖీ



యూపీహెచ్‌సీని తనిఖీ చేస్తున్న డీఎంహెచ్‌ఓ డాక్టర్ రామగిడ్డయ్య

కర్నూలు(హాస్పిటల్):జిల్లా వైద్య ఆరోగ్య శాఖా. దికారి డాక్టర్ బి.రామగిడ్డయ్య శనివారం నగరంలోని ఇల్లూరు నగర స్టాంటన్‌పురం యూపీహెచ్‌సీలను తనిఖీ చేశారు. రోజూ ఫేషియల్ రికగ్నేషన్ యాప్ ద్వారా హాజరు వేయాలని సి బ్బందిని ఆదేశించారు. యూపీహెచ్‌సీకి ఆరో గ్యసేవల కోసం వచ్చే వారికి అభాకార్డు జనరే ట్ చేయాలన్నారు. ఆసుపత్రిలో కాన్పు అయిన వారి వివరాలను ఈ–జీఎస్‌వైలో అప్‌లోడ్ చేసి,వారు రూ.600లు లబ్ధిపొందేటట్లు చూడాలన్నారు.అనంతరం ల్యాబ్ రికార్డులు పరిశీలించి, రోజుకు ఎన్ని పరీక్షలు, ఏఏ పరీక్షలు నిర్వహిస్తున్నారో ఆరా తీశారు. ఎన్‌సీడీ సర్వే వీలైనంత త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.

కేవీఆర్‌లో శ్రీశ్రీ జయంతి వేడుకలు

కర్నూలు సిటీ: కేవీఆర్ మహిళా డిగ్రీ కాలేజీలో తెలుగు అధ్యయన శాఖ, శాంతి తెలుగు సా హితీ సంస్థ ఆధ్వర్యంలో శనివారం శ్రీశ్రీ జయంతిని నిర్వహించారు. ప్రి న్సిపాల్ డా.ఇందిరాశాంతి, రచయిత యలమర్తి రమణయ్య, తెలుగు సాహితీ సంస్థ అధ్యక్షులు మూర్తి, తెలుగు అధ్యాపకులు డా.పార్వతి తదితరులు శ్రీశ్రీ చిత్రపటానికి పూల మాల వేసి నివాళ్లర్పించారు.



నృత్యాలు ప్రదర్శిస్తున్న కళాకారులు

కళా రూపాలు ప్రపంచ శాంతికి చిహ్నాలు



కర్నూలు కల్చరల్: కళా రూపాలు ప్రపంచ శాంతికి చిహ్నాలని సౌత్ఏషియా ఫెటర్నిటీ యూత్ ఆర్గనైజేషన్ సభ్యులు ధరంపాల్ జి దీపక్ మాల్వి అన్నారు. కర్నూలు నృత్యజ్యోతి కళా సంస్థ వార్షికోత్సవాన్ని పురస్కరించుకు నగర శివారులోని మాంటిస్సోరి ఇండస్ పాఠశాలలో నిర్వహిస్తున్న సౌత్ ఏషియా పీస్ కాన్ఫరెన్స్, ఇండియన్ డ్యాన్స్ ఫెస్ట్ వేడుకల్లో భాగంగా శనివారం «కల్చరల్ పార్ట్ ఇన్ పీస్» అంశంపై సెమినార్ జరిగింది. ఆర్గనైజేషన్ సభ్యులు డాక్టర్ బంటి, నృత్య జ్యోతి కళా సంస్థ అధ్యక్షులు రవీంద్రారెడ్డి, కార్యదర్శి, డ్యాన్స్ మాస్టర్ డాక్టర్ కె.వి. భార్గవకుమార్ పాల్గొన్నారు. వివిధ రాష్ట్రాల కళాకారులు సెమినార్‌లో పాల్గొన్నారు. అనంతరం భారతీయ నృత్య రీతులు భరత నాట్యం, ఒడిస్సీ, కథక్, కూచిపూడి, మోహినీ అట్టం, లావని, బిహు తదితర 14 రకాల నృత్యాలను పలు రాష్ట్రాల నుంచి వచ్చిన కళాకారులు ప్రదర్శించి అబ్బుర పరిచారు. కార్యక్రమంల పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి, కర్నూలు మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి, నృత్య జ్యోతి అకాడమీ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జేఈఈ మెయిన్స్‌లో ప్రైవేట్ కళాశాలల హవా

కర్నూలు సిటీ: జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో ప్రైవేట్ కళాశాలల హవా కొనసాగింది. ఆయా కళాశాలల యాజమాన్యాలు ప్రతిభ చూపిన విద్యార్థులను శనివారం అభినందించారు. తమ విద్యార్థులు అత్యుత్తమ పర్సెంటైల్ సాధించారని శ్రీచైతన్య జూనియర్ కాలేజీల ఏజీఎం మురళీకృష్ణ తెలిపారు. ఎన్.కోమల్ 750వ ర్యాంకు, ఎన్.రాహిల్ 1,359వ ర్యాంకు, బి.జయసాయి 1614, పి.జోయల్ 3820, జె.అక్షయరావు 5,706, సి.సురేంద్ర 5,790, కేథర్‌నాథ్ 5,720వ ర్యాంకు సాధించారన్నారు. కార్యక్రమంలో విద్యా సంస్థల డీన్ సరళ, బాలాజీ పాల్గొన్నారు.

● తమ విద్యా సంస్థల విద్యార్థులు అత్యుత్తమ పర్సెంటైల్ సాధించారని నారాయణ జూనియర్ కాలేజీల కోర్ డీన్ పి.లింగేశ్వర్‌రెడ్డి తెలిపారు. కె.విజయ్ తేజశ్విని 99.52 పర్సెంటైల్‌తో ఆల్ ఇండియా ఓపెన్‌లో 5,709వ ర్యాంకు క్యాటగిరిలో 1160వ ర్యాంకు, జె.పవన్‌కుమార్‌రెడ్డి 99.39 పర్సెంటైల్‌తో ఆల్ ఇండియా లెవెల్‌లో 7202, క్యాటగిరిలో 953వ ర్యాంకు, షేక్ షారుక్ 99.27 పర్సెంటైల్‌తో 8584వ ర్యాంకు సాధించారన్నారు. వీరితో పాటు సుధీర్‌కుమార్ 99.25 పర్సెంటైల్, ఎ.అనుగ్య 99.21 పర్సెంటైల్, ఇ.హరిణి 99.20, ఆర్.రిషిందర్ సింగ్ 99.09, కె.సాయిశ్రేష్ఠ 99.00 పర్సెంటైల్ సాధించారన్నారు. కార్యక్రమంలో విద్యా సంస్థల డీన్‌లు విశ్వనాథరెడ్డి, కె.వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్స్ వేణుగోపాల్‌రెడ్డి, విజయ మోహన్, సుజాత, సాంబశివారెడ్డి, సుధాకర్ రెడ్డి, సూర్యకుమారి, జయరామిరెడ్డి పాల్గొన్నారు.



శ్రీచైతన్య విద్యార్థుల అభినందన కార్యక్రమంలో పాల్గొన్న ఆ కాలేజీ డీన్స్



నారాయణ విద్యార్థులను అభినందిస్తున్న కోర్ డీన్, అధ్యాపకులు

నేడు డీఎస్పీ బాధ్యతల స్వీకరణ



డీఎస్పీ విజయశేఖర్

కర్నూలు: కర్నూలు డీఎస్పీగా విజయ శేఖర్ ఆదివా రం ఉదయం బాధ్యతలు చేపట్టనున్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లా పోలీసు శాఖలో ఇటీవల ఐదుగురు డీఎస్పీలకు స్థాన చలనం కలిగిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా చిత్తూరు ఎస్సీ, ఎస్టీ సెల్–1 విభాగంలో పనిచేస్తున్న విజయశేఖర్ కర్నూలు స్థానానికి బదిలీ అయ్యారు. అనంతపురం జిల్లా పామిడి పట్టణానికి చెందిన విజయశేఖర్ 1995లో ఎస్ఐగా పోలీసు శాఖలో చేరారు. ఈయన సర్వీస్ మొత్తం చిత్తూరు జిల్లాలో పనిచేశారు. ప్రస్తుతం ఈ స్థానంలో ఉన్న కేవీ మహేష్ పోలీసు శాఖ ప్రధాన కార్యాలయానికి బదిలీ అయ్యారు.

రక్త దానం

కర్నూలు: స్థానిక ఏపీఎస్పీ రెండవ పటాలం యూనిట్ హాస్పిటల్‌లో శ్రీశైలం ప్రాజెక్టు పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్య, రక్తదాన శిబిరం నిర్వహించారు. సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం సుశీల నేత్రాలయ కంటి వైద్య నిపుణులు డాక్టర్ సుధాకర్‌రావుతో పాటు పలు వ్యాధులకు సంబంధించిన వైద్యబృందం పాల్గొని దాదాపు 247 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, వ్యాధి నివారణకు సూచనలు, సలహాలు ఇచ్చారు. కమాండెంట్ రవిశంకర్‌తో పాటు సిబ్బంది రక్తదానం చేశారు.



రక్తదానం చేస్తున్న పోలీసు సిబ్బంది

హయ్యర్ పెన్షన్ దరఖాస్తుకు ఆన్‌లైన్ ఇబ్బందులు తొలగించండి

కర్నూలు(అర్బన్): సుప్రీం కోర్టు తీర్పు మేరకు ఈపీఎఫ్‌యూ–హయ్యర్ పెన్షన్‌కు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునేందుకు ఉన్న ఇబ్బందులను తొలగించాలని ఈపీఎఫ్ 95 పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పీసీహెచ్ దస్తగిరి కోరారు. శనివారం స్థానిక గృహనిర్మాణ సంస్థ కార్యాలయ ఆవరణలో జరిగిన ఈపీఎఫ్ 95 పెన్షనర్ల సమావేశంలో దస్తగిరి మాట్లాడుతూ ఈపీఎఫ్‌యూ–హయ్యర్ పెన్షన్ ఇచ్చేందుకు సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిందన్నారు. అలాగే 2014కు ముందుగా రిటైర్డ్ అయిన వారికి కూడా హయ్యర్ పెన్షన్ ఇవ్వాలని కోరారు. సమావేశంలో హౌసింగ్ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ నాగరాజు, ఏపీఎస్ ఆర్టీసీ రిటైర్డ్ డిపో మేనేజర్లు సీఎంఎస్ రెడ్డి, గద్వాల వీరన్న, బీసీ శ్యామ్‌సుందర్, అడిషనల్ స్టోర్స్ ఆఫీసర్ మురళీకృష్ణ, ఎస్‌ఎస్ రావు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

నేడు మన్‌కీబాత్

కర్నూలు కల్చరల్: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆదివారం మన్‌కీ బాత్ వందో ఎపిసోడ్ నిర్వహించనున్నట్లు బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి, మన్‌కీ బాత్ జిల్లా ఇన్‌చార్జ్ కాళింగి నరసింహవర్మ తెలిపారు. శనివారం ఆయన మా ట్లాడుతూ ఉదయం 11 గంటలకు దూరదర్శన్ లో,11.30గంటలకు సప్తగిరి ఛానల్‌లో తెలుగు లో ప్రసారమవుతుందని, ప్రతిఒక్కరూ వీక్షించి విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

సమస్యలు పరిష్కరించాలి

కర్నూలు(సెంట్రల్): గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ఏపీజేఏసీ అమరావతి జిల్లా చైర్మన్ వి.గిరికుమార్‌రెడ్డి కోరారు. శనివారం ఏపీజేఏసీ అమరావతి ఆధ్వర్యంలో శ్రీకృష్ణ దేవరాయల సర్కిల్‌లో గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్‌లోని ఉద్యోగులందరి ప్రొబేషన్‌ను డిక్లేర్ చేయాలన్నారు. అర్హత, అనుభవాన్ని బట్టి పదోన్నతులు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. మహిళా కార్యదర్శులకు బందోబస్తు విధులను కేటాయించరాదన్నారు. నిర్దిష్టమైన జాబ్‌చార్టును రూపొందించాలని కోరారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

నేడు మ్యూజికల్ నైట్

కర్నూలు కల్చరల్: ఆర్‌ఆర్ ఈవెంట్స్ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం 5గంటలకు మ్యూజికల్ నైట్ నిర్వహిస్తున్నట్లు ఈవెంట్స్ ఆర్గనైజర్, సింగర్ రాణి తెలిపారు.ఈద్ మిలాద్ కి షామ్ ఆప్‌కే నామ్ పేరు తో నిర్వహిస్తున్న సంగీత విభావరిలో గాయకులు హర్షద్, సిరాజ్ అహ్మద్, అమీర్, జయపాల్,కవి తలు సంగీత విభావరిలో పాటలు ఆలపిస్తారని తెలిపా రు. సంగీత ప్రియులు పాల్గొన వచ్చని తెలిపారు.

నేడు వాసవీ కన్యకాపరమేశ్వరి దేవి జయంతి

కర్నూలు కల్చరల్: శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి దేవీ జయంతి మహోత్సవాన్ని ఆదివారం ఓల్డ్‌సిటీ పూలబజార్‌లోని శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఉదయం 8 గంటలకు ఉత్సవాలు ప్రారంభమవుతాయన్నారు. సహస్రనామ కుంకుమార్చన, సాయంత్రం 5 గంటలకు నగరంలోని పుర వీధుల్లో అమ్మవారి ఊరేగింపు, కన్యకలకు పూజ, ఊయల సేవ కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. ఆర్యవైశ్యులు అందరూ పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

కర్నూలు: స్థానిక నాలుగు పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలో పేకాట రాయుళ్లపై పోలీసులు దాడిచేసి 9 మందిని అరెస్టు చేశారు. శనివారం సాయంత్రం క్రిష్ణానగర్ ఐటీసీ జంక్షన్ పక్కన ఆరు బయట పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందడంతో ఎస్ఐ మోహన్‌కిషోర్‌రెడ్డి తన సిబ్బందితో దాడిచేసి పేకాటరాయుళ్లను అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.8,010 నగదును స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

రాహుల్‌గాంధీపై కక్ష సాధింపు చర్యలు మానుకోవాలి

కర్నూలు(సెంట్రల్): రాహుల్‌గాంధీపై బీజేపీ కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని డీసీసీ అధ్యక్షులు ఎం.సుధాకర్ బాబు డిమాండ్ చేశారు. శనివారం రాత్రి కలెక్టరేట్ గాంధీ విగ్రహం ఎదుట కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారన్నారు. నాయకులపై కక్ష కట్టి పార్లమెంట్ సభ్యత్వాలను రద్దు చేస్తున్నారన్నారు. రాహుల్‌గాంధీ పార్లమెంటు సభ్యత్వాన్ని పునరుద్ధరించకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.



కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

మే డే వేడుకలను జయప్రదం చేయండి

కర్నూలు(సెంట్రల్): మే డే వేడుకలను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్.మునెప్ప సూచించారు. శనివారం అశోక్ నగర్ స్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం కార్మికుల చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లుగా తీసుకురావడం అన్యాయమన్నారు. కార్మికుల హక్కులను హరిస్తున్న మోదీ ప్రభుత్వాన్ని గద్దె దింపాలన్నారు. కార్యక్రమంలో నాయకులు మనోహర్‌మాణిక్యం, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

కరపత్రాల ఆవిష్కరణ..

గణేష్ నగర ఆటో స్టాండ్ సమీపంలో మే డే వేడుకల కరపత్రాలను సీపీఐ ఎంఎల్ న్యూ డమోక్రసీ జిల్లా కార్యదర్శి నరసింహులు, ఐఎఫ్‌టీయూ అధ్యక్ష, కార్యదర్శులు ఆశీర్వాదం, అరుణ్ ఆవిష్కరించారు.



మాట్లాడుతున్న ఎస్.మునెప్ప

నేడు వీరబ్రహ్మేంద్ర స్వామి కల్యాణం



ఆహ్వాన పత్రికలను ఆవిష్కరిస్తున్న సభ్యులు

కర్నూలు కల్చరల్: లలితా పీఠం ఆధ్వర్యంలో వైశాఖ శుద్ధ దశమి సందర్భంగా ఆదివారం శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి కల్యాణోత్సవం నిర్వహిస్తున్నట్లు లలితా పీఠం పీఠాధిపతి మేడా సుబ్రహ్మణ్య స్వామి పేర్కొన్నా రు. శనివారం ఓల్డ్‌సిటీ జమ్మిచెట్టు సమీపంలోని పీఠంలో ఉత్సవాలకు సంబంధించిన ఆహ్వాన ప త్రికలను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ సాయంత్రం 5 గంటలకు శ్రీమాత గోవిందమాంబ సమేత పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వార్ల కల్యాణం, రథోత్సవం, ప్రత్యేక భజన కార్యక్రమాలు జరుగుతాయన్నారు.

బడుగుల అభ్యున్నతే జగనన్న లక్ష్యం



సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి

● ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి

కల్లూరు: రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి అన్నారు. శనివారం కల్లూరు అర్బన్ 41వ వార్డు 108వ సచివాలయం పరిధిలోని వీకర్ సెక్షన్ కాలనీలో కార్పొరేటర్ శ్వేతారెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. నాలుగేళ్లలో ప్రభుత్వం నుంచి పొందిన లబ్ధిని ఇంటింటికి వెళ్లి వివరించారు. ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. ఏవైనా సమస్యలు ఉంటే తనకు తెలియజేయాలన్నారు. రాబోయే ఎన్నికల్లో మరోసారి జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకుందామన్నారు. కాలనీలో ప్రజలు పలు సమస్యలను తెలియజేయగా సకాలంలో పరిష్కారిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రేణుక, కార్పొరేటర్లు, వైఎస్సార్‌సీపీ నాయకులు శివశంకర్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, సాగర్, రాజు, భాస్కర్‌రెడ్డి, ఎల్లయ్య, అహమ్మద్, రంగారెడ్డి, భీమశంకర్‌రెడ్డి, గంగులు, నాయుడు, మాధవ స్వామి, మాబుసా, ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు.

పనులు వేగవంతం చేయండి

కర్నూలు(టౌన్): జొహరాపురం పాత డంప్ యార్డులో జరుగుతున్న బయో మైనింగ్ పనులను నగరపాలక కమిషనర్ భార్గవ్‌తేజ శనివారం పరిశీలించారు. అక్కడే ఉన్న సిబ్బందితో పాటు మున్సిపల్ ఇంజినీర్ షాకీర్ హుస్సేన్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పనులను వేగవంతం చేయాలని సూచించారు.

నేడు ఐ-దోస్త్ స్కాలర్‌షిప్ పరీక్ష

కర్నూలు సిటీ: రాయలసీమతో పాటు, ఇతర ప్రాంతాల్లోని విద్యార్థుల్లో ఉండే ప్రతిభను వెలికితీసి వారిని విద్యా ప్రగతి పథంలో ప్రోత్సహించే ఉన్న తాశయంతో ఆదివారం ఐ–దోస్త్ స్కాలర్‌షిప్ పరీక్ష నిర్వహించనున్నట్లు ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ ప్రిన్సిపాల్ జస్మిత్ శేఖాన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రుల అభ్యర్థన మేరకు ఐ–దోస్త్ పరీక్షకు ఇంత ముందు పేర్లు నమోదు చేసుకోని వారు నేరుగా చిన్నటేకూరు వద్ద ఉన్న తమ స్కూల్ పరీక్ష కేంద్రంలోనే నమోదు చేసుకోవచ్చన్నారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరుగనున్న ఈ పరీక్షలో ప్రతిభ చూపిన వారికి ప్రతిభా పురస్కారంతో పాటు స్కూల్ ఫీజులో రాయితీ ఇవ్వనున్నట్లు స్కూల్ చైర్మన్ కేజే రెడ్డి తెలిపారు.

క్రీడా దుస్తుల పంపిణీ



క్రీడాకారులకు దుస్తులు పంపిణీ చేసిన పాఠశాల డైరెక్టర్ హరికిషన్

కర్నూలు (టౌన్): స్థానిక ఆదర్శ విద్యా మందిర్ పాఠశాల ఆవరణలో క్రీడాకారులకు పాఠశాల డైరెక్టర్ డాక్టర్ హరికిషన్ శనివారం క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర రగ్బీ సంఘం అధ్యక్షులు రామాంజనేయులు పాల్గొన్నారు.

దళితుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోండి

కర్నూలు(సెంట్రల్): జిల్లాలోని దళితులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొందిమడుగల టీఎం రమేష్ మాదిగా కలెక్టర్‌ను కోరారు. శనివారం ఆయన కలెక్టర్ డాక్టర్ జి.సృజనను కలెక్టరేట్‌లోని ఆమె చాంబర్‌లో కలసి జిల్లాలో పలు చోట్లా దళితులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. దళితుల భూముల ఆక్రమణ, దళితులపై దాడులను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని కోరినట్లు ఆయన చెప్పారు.మదిద్లేటి, గిడ్డయ్య, పెదరాజు పాల్గొన్నారు.

నేడు శ్రీశ్రీ జయంతి

కర్నూలు కల్చరల్:తెలుగు కళం సాహితీ సమితి ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం 6గంటలకు శ్రీశ్రీ జయంతిని నిర్వహించనున్నట్లు సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కవి రాజ డాక్టర్ చిన్నావుల వెంకట రాజారెడ్డి శనివారం తెలిపారు. శ్రీశ్రీ జయంతి కార్యక్రమం తర్వాత మధుర కవి ఎలమర్తి రమణయ్య, డాక్టర్ బీవీ స్వరూప్ సిన్హా,సవప్పగారి ఈరన్న, గుండంపాటి విజయసారథి,నాగముని,బోయశేఖర్,సత్యప్రసాద్, నరేంద్ర దీపక్, ప్రతాప్‌రెడ్డి, కర్నాటి చంద్రమౌళిని, కల్యాణదుర్గం స్వర్ణలత, పసుపులేటి నీలిమలచే కవి సమ్మేళనం ఉంటుందని విజ్ఞప్తి చేశారు.

క్రీడాకారుల సంక్షేమానికి కృషి



క్రీడాకారులకు దుస్తులు పంపిణీ చేస్తున్న మేయర్ బీవై రామయ్య

కర్నూలు (టౌన్): క్రీడాకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందని నగర మేయర్ బీవై రామయ్య అన్నారు. మే 1 నుంచి 5వ తేదీ వరకు తిరుపతిలో నిర్వహించనున్న సీఎం కప్ పోటీల్లో పాల్గొంటున్న జిల్లా జట్లకు స్థానిక స్పోర్ట్స్ అథారిటీ స్టేడియంలో శనివారం మేయర్ క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో కార్పొరేటర్ రాజేశ్వర రెడ్డి, జిల్లా ఒలింపిక్ సంఘం సీఈఓ విజయ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, చీఫ్ కోచ్ నటరాజ రావు, హ్యాండ్‌బాల్ సంఘం కార్యదర్శి రుద్ర రెడ్డి పాల్గొన్నారు.

కళలకు ప్రాధాన్యం ఇవ్వాలి

కర్నూలు కల్చరల్: కలలకు ప్రాధాన్యం ఇవ్వాలని హనుమాన్ కళాసమితి అధ్యక్షులు పి.హనుమంతరావు చౌదరి అన్నారు. శనివారం అంతర్జాతీయ నృత్య దినోత్సవాన్ని పురస్కరించుకుని వెంకటరమణ కాలనీ నటరాజ నృత్య కళా మందిరంలో వేడుకలు నిర్వహించారు. నృత్య గురువు కరిముల్లాను ఘనంగా సన్మానించారు. అనంతరం చిన్నారులు నృత్యాలు అలరించాయి. ఈ సందర్భంగా హనుమంతరావు చౌదరి మాట్లాడుతూ కళలను ప్రోత్సహించాలన్నారు. వేసవి సెలవుల నేపథ్యంలో తల్లిదండ్రులు మన సంస్కృతి, సంప్రదాయాలను పరిచయం చేయించాలన్నారు. జానపదం, భరతనాట్యం లాంటివి చిన్నారులకు నేర్పించాలన్నారు.